"ధ్యానాము చేద్దామురో...!"



www.pssmovement.org

పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్
ఇండియా

పల్లవి : ధ్యానాము చేద్దామురో ! అన్నలార !
శ్వాసాను పడ్దామురో !!

1 చరణం : అన్నలార ! అక్కలార !
అమ్మలార ! అయ్యలార !!
పిల్లలార ! పెద్దలార !!
ధనికులారా ! పేదలార !!

॥ ధ్యానాము చేద్దామురో ॥

2 చరణం : శ్వాస మీద ధ్యాస అంట !
అంతే అంతే ధ్యానమంట !!
కొంత కొంత ధ్యానమంట !
ఎంతో ఎంతో లాభమంట !!
లాభాము పొందుదామురో ! అన్నలార !
శ్వాసాను పడ్దామురో !!

॥ ధ్యానాము చేద్దామురో ॥

3 చరణం : శ్వాస అంటే ప్రాణమంట !
ప్రాణమంటే శక్తి అంట !!
శక్తిని పెంచుదామురో ! అన్నలార !
శ్వాసాను పడ్దామురో !!

॥ ధ్యానాము చేద్దామురో ॥

4 చరణం :

శ్వాస మీద ధ్యాస పెట్టి ,
ప్రాణ శక్తినే పట్ట -
పెయ్యంత బాగాయెరో ! అన్నలార !
మనసంత హాయాయెరో !!

॥ ధ్యానాము చేద్దామురో ॥

5 చరణం :

కళ్ళు రెండు మూసి అన్న ,
చేతులు రెండు కలిపి అన్న ,
శ్వాస చెంత ఉండాలిరో ! అన్నలార !
చింతలన్ని మానాలిరో !!

॥ ధ్యానాము చేద్దామురో ॥

6 చరణం :

సూది మందు లేదంట !
గోలి మందు వద్దంట !!
పైస ఖర్చు లేదంట !
డాక్టరు అసలే వద్దంట !!
మన శక్తే మనకంటరో ! అన్నలార !
వేరె దారి లేదంటరో !!

॥ ధ్యానాము చేద్దామురో ॥

7 చరణం :

మాంసమంటె హింస అంట !
హింస అంటె పాపమంట !!

పాపమంటె రోగమంట !
రోగమంటె నరకమంట !!
పాపాము వీడాలిరో ! అన్నలార !
మాంసాము మానాలిరో !!

॥ ధ్యానాము చేద్దాముగో ॥

8 చరణం : దేహామే బట్టంట !
ఆత్మయే మనమంట !!
ఆత్మయే దైవమంట !
దైవమే ఆత్మ అంట !!
మనమే దేవుళ్ళమంటరో ! అన్నలార !
మనదే ఆనందమంటరో !!

॥ ధ్యానాము చేద్దాముగో ॥

9 చరణం : కృష్ణుడంటె బుద్ధుడంట !
బుద్ధుడంటె యేసు అంట !!
యేసు అంటె అల్లా అంట !
అల్లా అంటె కృష్ణుడంట !!
అంతా ఒకటే అంటరో ! అన్నలార !!
ఒకటే అంతా అంటారో !!

॥ ధ్యానాము చేద్దాముగో ॥

10 చరణం : ఒక్కటే జాతి అంట !
ఒక్కటే మతమంట !!
ఒక్కటే లక్ష్యమంట !
ఒక్కటే మార్గమంట !
ఒకటే శ్వాస అంటరో ! అన్నలార !
ఒకటే ధ్యానమంటరో !!

॥ ధ్యానాము చేద్దామురో ॥

11 చరణం : బ్రతుకంటె ఆట అంట !
బ్రతుకంటె పాట అంట !!
బ్రతుకంటె నాట్యమంట
బ్రతుకంటె నాటకమంట !!
వైరాగ్యం వద్దంటరో ! అన్నలార !
వైభోగం మనదంటరో !!

॥ ధ్యానాము చేద్దామురో ॥

12 చరణం : ఆత్మ యొక్క ఆత్మ అంట -
నోటిలోని మాట అంట !
పనికిరాని మాటలంట -
వద్దు వద్దు వద్దంట !!
మాట శుద్ధి వుండాలిరో ! అన్నలార !
ఆత్మ సిద్ధి కలగాలిరో !!

॥ ధ్యానాము చేద్దామురో ॥

13 చరణం : మూడు పూటలు తింటే అంట -
రోగి రోగి రోగి అంట !
రెండు పూటలు తింటే అంట -
భోగి భోగి భోగి అంట !
ఒక పూట తింటేనురో ! అన్నలార !
యోగిరాజు అవుతడంటరో !!

॥ ధ్యానాము చేద్దాముర్ ॥

14 చరణం : విత్తు బట్టి చెట్టు అంట !
కర్మ బట్టి ఫలితమంట !!
చెడు చేస్తే చెడు అంట !
మంచి చేస్తే మంచి అంట !!
ధ్యానము చేస్తే జ్ఞానమంట !
జ్ఞానమొస్తే ముక్తి అంట !!
ముక్తిని పంచుదాముర్ ! అన్నలార !
ముక్తిని పెంచుదాముర్ !!

॥ ధ్యానాము చేద్దాముర్ ॥

15 చరణం : ప్రొద్దుగాల ధ్యానమంట !
ప్రొద్దుగ్రుంకి ధ్యానమంట !!
అమావాస్య ధ్యానమంట !
పున్నమి పున్నమి ధ్యానమంట !!

॥ ధ్యానాము చేద్దాముర్ ॥

16 చరణం : బడి కాడ ధ్యానమంట !
గుడి కాడ ధ్యానమంట !!
ఇంటి కాడ ధ్యానమంట !
పొలం కాడ ధ్యానమంట !!

॥ ధ్యానాము చేద్దాముఠో ॥

17 చరణం : ఎండలోన ధ్యానమంట !
వానలోన ధ్యానమంట !!
అడవిలోన ధ్యానమంట !
పిరమిడ్‌లోన ధ్యానమంట !!

॥ ధ్యానాము చేద్దాముఠో ॥

18 చరణం : ఇండియాలోన ధ్యానమంట !
అమెరికాలోన ధ్యానమంట !!
రష్యాలోన ధ్యానమంట !
చైనాలోన ధ్యానమంట !!
ఏడనైన ధ్యానమంటరో ! అన్నలార !
ఎప్పుడైన ధ్యానమంటరో !!

పల్లవి : " ధ్యానాము చేద్దాముఠో ! అన్నలార !
శ్వాసాను పడ్దాముఠో !! "

పిరమిడ్ అద్భుత శక్తి , పిరమిడ్ ధ్యానం చెయ్యటం వలన లాభాలు

- ప్రపంచంలోని ఏడు వింతలలో ' పిరమిడ్ ' ఒకటి.
- ప్రతి వ్యక్తి, ప్రతి పిల్లవాడికీ, ప్రతి ఇంటా, ప్రతి స్కూల్లో, ప్రతి కాలేజీలో ' పిరమిడ్ ధ్యానం ' ఒక అలవాటుగా మారితే 300 సంవత్సరాల దాకా కూడా ఆయుష్షు పొందవచ్చు.
- పిరమిడ్‌లో రోజూ ఒక గంట కూర్చుంటే చాలు, అది మనల్ని కాపాడుతుంది. ధ్యానంలో కూర్చున్న అనుభూతినిస్తుంది.
- పిరమిడ్‌లో వుంచిన ఆహారం చాలా రోజులు నిల్వ ఉంచినా చెడిపోలేదు. నీటి రుచి పెరిగింది.
- పిరమిడ్‌లో వుంచిన బ్లేడ్స్ మరింత పదునెక్కుతూ నాలుగు రెట్లు అధికంగా ఉపయోగపడుతున్నాయి.
- పిరమిడ్ తయారు చేసుకుని దానిని అనేక రకాలుగా

ఉపయోగిస్తూ అందులో ధ్యానం చేస్తూ, ఎంతో మంది రోగాలు నయం చేసుకున్నారు. బెణుకులు, కోతలు, పుండ్లు, మైగ్రేయిన్, రక్తపోటు, షుగర్, అంటువ్యాధులు మొదలైనవన్నీ అతి తక్కువ కాలంలో నయం అవుతున్నాయి.

- ▲ ధ్యానులు త్వరగా ‘ ఆలోచనారహిత స్థితి ’ లోకి వెళ్తున్నారు. ఇంకా ఎన్నెన్నో ఆత్మానుభవాలు పొందుతున్నారు.

- ▲ మీరు చేయవలసినదల్లా ఒక పిరమిడ్‌ను నిర్మించుకోవడమే! లేదా కొనుక్కోవడమే ! అప్పటి నుంచి పైసా ఖర్చు లేకుండా అది పనిచేయడం ప్రారంభిస్తుంది. డబ్బు, కాలం ఆదా అవుతాయి. మనస్సుకూ, శరీరానికీ శాంతి లభిస్తుంది. ‘ పిరమిడ్ శక్తి ’ అన్నది ఈ శతాబ్దంలో ఊహకందని అత్యద్భుత నిజం !

- ▲ పిరమిడ్‌లో ధ్యానం చేయడం వల్ల ‘ సూక్ష్మ శరీరయానం ’ సులభంగా జరుగుతుంది.

- ▲ పిరమిడ్ క్రింద కూర్చుని ధ్యానం చేస్తున్న వారు ‘ అధిక శక్తి తమలోకి రావడం ’ గమనిస్తున్నారు.

ధ్యానం

" మూర్తి పూజ మెట్టు కాదు అగడ్త " - స్వామి దయానంద సరస్వతి

" స్వస్వరూపానుసంధానం భక్తిరిత్యభిధీయతే " - ఆదిశంకరాచార్య

" స్నానమందు లేదు పానమందును లేదు
మంత్ర తంత్రములందు మహిమ లేదు " - వీరబ్రహ్మేంద్రస్వామి

" బ్రహ్మంబనగ తానె బట్టబయలు " - యోగి వేమన

" కాయపుటూపిరిలో గని వున్నది " - అన్నమాచార్య

" పూజాకోటి సమంస్తోత్రం - స్తోత్రకోటి సమోజపః
జపకోటి సమం ధ్యానం - ధ్యానకోటి సమోలయః " - ఉత్తరగీత

పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్, ఇండియా